చివరి మజిలీ కష్టాలకు పరిష్కారం

- నగరి పట్టణ ప్రజలకు అందుబాటులో క్రిమేషన్ షెడ్డు
- రూ.1.09 కోట్ల వ్యయంతో శ్మశానంలో ఆధునిక వసతులు
- అంతిమయాత్ర కష్టాలకు శాశ్వత పరిష్కారం : మంత్రి ఆర్‌కే రోజా
- పుత్తూరులో కాశీ విశ్వేశ్వర వైకుంఠ ముక్తిధామం ప్రారంభం
- రోజా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మహాశివుని విగ్రహం ఏర్పాటు
- పుత్తూరు పట్టణ ప్రజలకు అందుబాటులో క్రిమేషన్ షెడ్డు
- రూ.1.51 కోట్లతో హరిశ్చంద్ర శ్మశాన వాటిక ఆధునీకరణ


నగరి: కాశీ విశ్వేశ్వర వైకుంఠ ముక్తిధామం ప్రారంభోత్సవంలో మంత్రి రోజా


పుత్తూరులో దక్షిణ కైలాస ముక్తిధామం ప్రారంభిస్తున్న మంత్రి రోజా

నగరి: పట్టణ ప్రజలకు అత్యాధునిక క్రిమేషన్ షెడ్డును అందుబాటులోకి తీసుకువచ్చినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల క్రీడాశాఖ మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. రూ.1.09 కోట్ల నిధులతో శ్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించి నగరి పట్టణం కుశస్థలి నది ఒడ్డున సిద్ధం చేసిన కాశీ విశ్వేశ్వర వైకుంఠ ముక్తిధామాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వైకుంఠ ముక్తిధామం ప్రవేశ మార్గంలో ఏర్పాటు చేసిన పది అడుగుల ఎత్తున మహాశివుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యలకు నెలవుగా ఉన్న నగరి శ్మశాన వాటికను ఆధునికీకరించేందుకు ప్రత్యేక పథక రచన చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా శ్మశానంలో ఎల్పీజీ క్రిమేషన్ షెడ్డు, ఉత్తర క్రియల షెడ్డు, బాత్రూంలు, శ్మశానం లోపలికి వెళ్లడానికి రోడ్డు, ప్రవేశ మార్గంలో ఆర్చి అంటూ ఆధునిక శ్మశాన వాటికను సిద్ధం చేయడం జరిగిందన్నారు. దశాబ్దాల కాలంగా నగరి ప్రజలు అంతిమయాత్ర సమయంలో ఎదుర్కొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, వైస్ చైర్మన్లు బాలన్, వెంకటరత్నం, మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్, నాయకులు చంద్రారెడ్డి, ఇంద్రయ్య, భూపాలన్, మోహన్ రాజ్, మురుగ, సుదర్శనం నాయుడు, యాకోబు, బాలకృష్ణన్, వేణుబాబు, సాయిసంధ్యారాణి, హమీద్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ కైలాస ముక్తిధామం

పుత్తూరు: పల్లె, పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తూ అభివృద్ధి పనులు చేయడం జరుగుతోందని పర్యాటక సాంస్కృతిక యువజన క్రీడాశాఖ మంత్రి ఆర్‌కే రోజా తెలిపారు. సోమవారం పుత్తూరు పట్టణంలో రూ.1.51 కోట్లతో నిర్మించిన దక్షిణ కైలాస ముక్తిధామం (క్రిమేషన్ షెడ్డు)ను, రూ.7 లక్షలతో నిర్మించిన ఉత్తరక్రియల భవనాన్ని మంత్రి ఆర్‌కే రోజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరిశ్చంద్ర శ్మశాన వాటికను అత్యాధునిక వసతులతో ఆధునీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. క్రిమేషన్ షెడ్డుతో పాటు శ్మశాన వాటికలో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఆక్రమణలకు అడ్డుకట్ట వేస్తూ ప్రహరీ నిర్మాణంతో పాటు, శ్మశాన వాటికలో సీసీ రోడ్డు, అత్యాధునిక పద్ధతుల్లో గ్యాస్ దహన వాటిక భవనం, కర్మక్రియల షెడ్డు, స్నానాల గదులు, వివిధ పూలమొక్కలతో సుందరీకరించినట్లు వివరించారు. శ్మశాన వాటిక మధ్యలో రోజా చారిటబుల్ ట్రస్ట్‌చే ముక్తిప్రదాత శివుని భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా శ్మశాన వాటికలో స్థలాభావం ఏర్పడిందని, శ్మశాన స్థలం సైతం కబ్జాలకు గురవుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు శ్మశాన వాటికను ఆధునీకరించినట్లు తెలిపారు. అన్ని వసతులతో పాటు ఆధ్యాత్మిక చింతన ఉట్టిపడేలా గోడలపై దైవత్వాన్ని తెలియజేసే నినాదాలు, దేవతామూర్తులను చిత్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్‌రెడ్డి, డీఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఏఈ హేమశేఖర్‌రెడ్డి, చైర్మన్ ఏ.హరి, వైస్ చైర్మన్లు శంకర్, జయప్రకాష్, మైనారిటీ ఫైనాన్స్ డైరెక్టర్ మాహీన్, కౌన్సిలర్లు రాజేశ్వరి, ఏకాంబరం, పవన్‌కుమార్, నాయకులు మునిరత్నం, జయబాబు, శ్రీనివాసులురెడ్డి, లారీమోహన్, ఈశ్వరయ్య యాదవ్, కె.వెంకటేష్‌రెడ్డి, వెంకటేశన్‌రెడ్డి, జయరామిరెడ్డి, కడియాలనాయుడు, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఓ కార్యాలయం ప్రారంభం

నగరి: మున్సిపల్ పరిధిలోని రాజీవ్‌నగర్ సమీపంలో ఎస్‌కేఎస్ కాంపౌండ్‌లో ఏర్పాటుచేసిన మోటారు వాహన తనిఖీ(ఆర్టీఓ) అధికారి కార్యాలయాన్ని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడాశాఖ మంత్రి ఆర్‌కే రోజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నగరి, నిండ్ర, విజయపురం, కార్వేటినగరం, వెదురుకుప్పం, పాలసముద్రం మండలాలకు చెందిన వాహనదారులు ఇదివరలో లైసెన్సులు పొందాలన్నా, రిజిస్ట్రేషన్లు చేసుకోవాలన్న, ఎఫ్‌సీ కోసం చిత్తూరుకు వెళ్లేవారన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని స్థానిక వాహనదారులు, ఆటో, ట్యాక్సీ డ్రైవర్లు తన దృష్టికి తీసుకురావడంతో ఆర్టీఓ కార్యాలయ ఏర్పాటుకు చొరవ తీసుకున్నట్లు చెప్పారు. డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీఓ కార్యాలయం నగరిలో ఏర్పాటు చేయడానికి మంత్రి ఆర్కేరోజా తీసుకున్న చొరవ, కృషి ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో ఎంవీఐ వాసుదేవ రెడ్డి, వైస్‌చైర్మన్లు బాలన్, వెంకటరత్నం, నాయకులు ఇంద్రారెడ్డి, మురుగ, ఆనంద్‌కుమార్, ఎల్లప్పరెడ్డి, ప్రకాష్, సలీం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


ఆర్టీఓ కార్యాలయ శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఆర్కేరోజా

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నిండ్ర: ప్రజాసంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యంగా పని చేస్తుందని ఎంపీపీ దీప అన్నారు. మండలంలో పలు గ్రామాల్లో ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి అందించని పథకాలు రూపొందించి ఘనత జగనన్నకే దక్కిందన్నారు. లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ కాకుండా వారికి రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా చేస్తున్నారని అన్నారు. నిండ్రలో 232, అరూరులో 26, కొప్పేడులో 52, అత్తూరులో 11, ఇరుగువాయిలో 53, నెట్టేరిలో ముగ్గురికి పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శుభ, తహసీల్దార్ నాగమణి, ఎంపీడీఓ భవానీ, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్యామ్‌లాల్, జిల్లా కార్యదర్శి మేరీ, సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, మండల కన్వీనర్ వేణురాజు, కోఆప్షన్ సభ్యులు అనిల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


నిండ్ర: ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేస్తున్న అధికారులు

పిచ్చికుక్క వీరంగం

నగరి : పట్టణ పరిధిలోని పెరుమాళ్ గుడి వీధిలో పిచ్చికుక్క వీరంగం సృష్టించింది. చిన్నారి నుంచి పెద్దల వరకు పదిహేను మందిపై దాడిచేసి గాయపరిచింది. స్థానికులు మున్సిపల్ కమిషనర్‌కు సమాచారం అందించగా ఆయన ఆదేశాల మేరకు మున్సిపల్ శానిటరీ సిబ్బంది పిచ్చికుక్కను వెంటాడి పట్టుకుని దూరంగా వదలిపెట్టారు. గాయపడిన వారు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందారు.

పరీక్షా సామగ్రి వితరణ

గంగాధర నెల్లూరు: మండలంలోని వరత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి (ప్యాడ్లు, పెన్నులు, జామెంట్రీ బాక్స్)ని వైఎస్సార్‌సీపీ నాయకులు హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో వితరణ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు అన్నామలై రెడ్డి, చంగల్ రెడ్డి, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ శేష, రాము, జయశంకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేయండి


మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన విజయకుమార్‌రెడ్డి, యశోదారెడ్డి

పెనుమూరు(కార్వేటినగరం): జీడీనెల్లూరు నియోజకవర్గ సమన్వయకర్త కృపాలక్ష్మి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేస్తామని నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు యశోదారెడ్డి, మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర భూగర్భ, గనులశాఖ, విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఎన్నికల కన్నా అత్యధిక మెజారిటీతో జీడీనెల్లూరును గెలిపించాలని సూచించారు. వారి వెంట జిల్లా కోఆప్షన్ మెంబర్ అమీన్, నాయకులు కృష్ణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, లక్ష్మీపతి, కిరణ్‌కుమార్, నవీన్‌కుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

– జిల్లా ఎన్నికల అధికారి సగిలి షణ్మోహన్

గంగాధర నెల్లూరు : ఎన్నికల విధుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చేస్తే చర్యలు తప్పవని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షణ్మోహన్ తెలిపారు. సోమవారం జీడీ నెల్లూరు మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్‌ఓ వెంకట శివతో కలసి 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో నామినేషన్ల ప్రక్రియ, పోస్టల్ బ్యాలెట్, అన్ని అంశాలకు సంబంధించి అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ విధులకు సంబంధించి హ్యాండ్ బుక్‌ను పూర్తిగా చదివితే ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహించవచ్చన్నారు. గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుని ముందుకు సాగాలన్నారు. ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చిన వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) అమల్లోకి వస్తుందన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షణ్మోహన్

పోలింగ్ కేంద్రాలపై నివేదిక ఇవ్వండి..

నియోజకవర్గ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి మౌలిక సదుపాయాలు, ఇంటర్నెట్ సౌకర్యం ఉందా? లేదా ? అని ఏఈఆర్‌ఓలు నివేదికను జిల్లా ఎన్నికల అధికారికి పంపించాలన్నారు. అధికారులంతా జాగ్రత్తగా, బాధ్యతతో వారికి కేటాయించిన విధులను నిర్వహించాలన్నారు. కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల్లో రాజకీయ పార్టీలు నిర్వహించే సమావేశాలకు సంబంధించి ముందుగా డీఎస్పీ నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. సమావేశంలో తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎస్‌ఓలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సాధికారితే జగనన్న లక్ష్యం


వెదురుకుప్పం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మహిళలు


వెదురుకుప్పం : చెక్కును అందజేస్తున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

- సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్నను సీఎంగా చేసుకోవాలి
- సంక్షేమ సారథి అడవడుచులే అండగా నిలవాలి
- వైఎస్సార్ చేయూత చెక్కుల పంపిణీలో ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, నియోజకవర్గ సమన్వయకర్త కృపాలక్ష్మి

కార్వేటినగరం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే గ్రామాలకు మహర్దశ వచ్చిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆర్కేవీబీపేటలో సుమారు రూ.38 లక్షలతో నిర్మాణం చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని హామీలను నెరవేర్చిన ఘతన జగనన్నదేనని తెలిపారు. సుభిక్షమైన పాలనలో ప్రశాంతంగా ఉంటున్న గ్రామాల్లో టీడీపీ నాయకులు అల్లర్లు సృష్టించేందుకు మహిళలకు రూ.200 ఇచ్చి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయాలని ప్రజలను ఉసిగొల్పుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎన్ని కూటములు వచ్చినా జగనన్నను ఓడించలేరని, 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి రెండోసారి పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. అనంతరం సర్పంచ్ దివ్య, జెడ్పీటీసీ మాజీ సభ్యులు లోకనాథరెడ్డితో కలిసి అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ లత, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్‌రాజు, జెడ్పీటీసీ మాజీ సభ్యులు లోకనాథరెడ్డి, నాయకులు గోపీనాథ్, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో..

వెదురుకుప్పం: మండలంలో ప్రభుత్వం నాలుగో విడత కింద మంజూరు చేసిన వైఎస్సార్ చేయూత ద్వారా మహిళలకు మెగా చెక్కును అందజేశారు. ముందుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రజలకు సంక్షేమం కావాలంటే గ్రామాలు అభివృద్ధి పథంలో పయనించాలంటే వచ్చే ఎన్నికల్లో జగనన్నకు మద్దతు తెలపాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగరాణి, జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పద్మనాభ రెడ్డి, ఉపాధ్యక్షుడు రామయ్య, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, సర్పంచ్‌లు శిల్ప, గోవిందయ్య, బాబు, ఎంపీటీసీలు భాస్కర్, గుణశేఖర్, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేష్, సింగిల్‌విండో డైరెక్టర్ మునికృష్ణారెడ్డి, నాయకులు రోశిరెడ్డి, బొజ్జారెడ్డి, చిన్నస్వామి, జగదీశ్‌రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణ స్వామి

అభివృద్ధికి పట్టం కట్టండి

శ్రీరంగరాజపురం : వచ్చే ఎన్నికల్లో మరోమారు సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించాలని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. మండలంలోని తయ్యూరు పంచాయతీ చిన్నతయ్యూరులో నూతన సచివాలయం, వైఎస్సార్ మినరల్ వాటర్ ప్లాంట్, పెద్దతయ్యూరు గ్రామంలో వైఎస్సార్ మినరల్ వాటర్ ప్లాంట్ కటికపల్లి పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో వేసిన నూతన సీసీ రోడ్డు, డైనేజీని నియోజకవర్గ ఇన్‌చార్జ్ కృపాలక్ష్మితో కలసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జగనన్న ఒక వైపు, చంద్రబాబు, జనసేన, బీజేపీ, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు ఇలా లెక్కలేనన్ని పార్టీలకు మధ్య ఎన్నికల యుద్ధం జరగబోతోందన్నారు. సంక్షేమ ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రమణప్రసాద్ రెడ్డి, ఎంపీపీ సరిత, స్థానిక సర్పంచులు వరదమ్మ, ఉమామహేశ్వరి, మార్కొండయ్య, వైస్ ఎంపీపీ చంద్రయ్యనాయుడు, మండల కన్వీనర్ మణి, డీసీసీబీ డైరెక్టర్ బాలసుబ్రమణ్యంరెడ్డి, నాయకులు గురవారెడ్డి, విజయాబాబు, నాయకులు బాబు, మణి, జనార్ధన్, తంబి, ఆనంద్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.


జీడీనెల్లూరు: సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

మహిళా సాధికారితే జగనన్న లక్ష్యం

గంగాధరనెల్లూరు: మహిళా సాధికారతే సీఎం జగనన్న లక్ష్యం అని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం అట్టహాసంగా జరిగిన వైఎస్సార్ చేయూత నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కృపాలక్ష్మి విచ్చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ చిత్రపటానికి వారితో పాటు మహిళా ప్రజాప్రతినిధులు, మహిళలు పాలాభిషేకం చేశారు. తన బిడ్డను ప్రజాసేవకు అప్పగిస్తున్నానని, మీ ఇంటి బిడ్డగా ఆదరించాలని, నియోజకవర్గ సమన్వయకర్త కృపాలక్ష్మిని చూపుతూ ఆయన భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం మహిళలకు మెగా చెక్కును అందించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, రాష్ట్ర గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వేల్కూరు బాబురెడ్డి, జిల్లా రైతు అధ్యక్షుడు వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ హరిబాబు, జిల్లా అధికార ప్రతినిధి కోదండన్, నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఓటు వేయండి


కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

శ్రీరంగరాజపురం : రానున్న ఎన్నికల్లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని ట్రైనీ డీఎస్పీ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలంలోని స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి పుళ్లూరు క్రాస్ వరకు కేంద్ర బలగాలతో కమాండర్ దీపంకర్ బర్మా ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఐదేళ్లకు ఒకసారి జరిగే ఎన్నికల్లో ప్రజలు ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని, మంచి పాలకులను ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్వేటినగరం సీఐ సత్యబాబు, ఎస్ఐ కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరంలో..

కార్వేటినగరం: ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కేంద్రబలగాలు, పోలీసులతో కలిసి సంయుక్తంగా కార్వేటినగరం వీధుల్లో సోమవారం కవాతు నిర్వహించినట్లు నగరి డీఎస్పీ కేఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలల్లో స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలనే ఉద్దేశంతో కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక గ్రామాల్లో ముందుస్తుగా బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌బీ కమాండర్ దీపంకర్ వర్మ, ట్రైనీ డీఎస్పీ పవన్‌కుమార్, సీఐ సత్యబాబు, ఎస్ఐ వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓగా వరప్రసాద్

వెదురుకుప్పం: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వరప్రసాద్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేస్తున్న ప్రేమ్‌రాజ్‌కుమార్ ఎన్నికల నేపథ్యంలో బదిలీ అయ్యారు. ఆ తరువాత ఈఓపీఆర్డీ పురుషోత్తంకు కొద్ది రోజుల పాటు ఇన్‌చార్జ్ బాధ్యతలు ఇచ్చారు.తాజాగా వరప్రసాద్ బాధ్యతలు చేపట్టారు.

క్లుప్తంగా

అరుణగిరిపై కొండమల్లీశునికి పూజలు


అలంకరణలో స్వామివారు

వెదురుకుప్పం: మండలంలోని డీఆర్ఎస్‌కండ్రిగ సమీపంలో అరుణగిరిపై ఉన్న జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండమల్లీశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామి వారికి అభిషేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజామునే సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం కొండమల్లీశునికి పాలాభిషేకం చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో స్వామి వారిని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి భక్తి ప్రపత్తులతో పూజలు చేశారు. భక్తులకు దర్శనభాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఇందులో భాగంగా ఆలయ ఆవరణలో ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామికి పూజలు చేశారు.

నా దేశం కోసం నా ఓటు


ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ విజయులురెడ్డి

కార్వేటినగరం: ప్రలోభాలకు లోను కాకుండా దేశాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయులురెడ్డి అన్నారు. సోమవారం కళాశాలలో మేరా బహలా ఓటు దేశ్‌కేలియే అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులచే భారత పౌరులమైన తాము ప్రజాస్వామ్యంపై అఖండ విశ్వాసం కలిగి మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను స్వేచ్ఛ, న్యాయమైన, శాంతియుత ఎన్నికల గౌరవాన్ని నిలబెట్టుకుంటారని, ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా మతం, జాతి, కులం, వర్గం వంటి ప్రేరేపణలకు గురికాకుండా నిజాయితీగా నా దేశ భవిష్యత్ కోసం ఓటు వేస్తామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ధనుంజయరెడ్డి, సీఎస్ లత, సుబ్బారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా గుడారాల పండుగ

కార్వేటినగరం: మండల కేంద్రంలో బేతేల్ షారోన్ చర్చి పాస్టర్ ఆశీర్వాదం ఆధ్వర్యంలో గుడారాల పండుగను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రిస్టియన్లు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే ఏసు ప్రభువు సందేశాన్ని పాస్టర్ వినిపించారు. ఈ సందర్భంగా సంతగేటు ఆవరణలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. కార్యక్రమంలో పాస్టర్ బాబు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి

నగరి: ప్రింటింగ్ ప్రెస్ నడిపేవారు, ఫ్లెక్సీలు ప్రింట్ చేసేవారు, జిరాక్స్ సెంటర్ నడిపేవారు ఎన్నికల నియమావళికి లోబడి వ్యవహరించాలని మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రింటింగ్ ప్రెస్‌లు, ఫ్లెక్సీలు ప్రింట్ చేసేవారు, జెరాక్స్ సెంటర్ నడిపేవారు, ఇంటర్‌నెట్ సెంటర్ల వారితో సమావేశం నిర్వహించారు. వివాదాస్పద కరపత్రాలు ముద్రించరాదన్నారు. కార్యక్రమంలో టీపీఓ నీరజాక్షి, నగరి ప్రింటర్స్ అసోసియేషన్ సభ్యులు, జిరాక్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీకి ప్రజాదరణ కరువు


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వెదురుకుప్పం: గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో టీడీపీకి ప్రజాదరణ లేకనే గ్రామాల్లో బలహీన వర్గాల వారిని గుర్తించి డబ్బులు ఆశ చూపి ప్రయోజనం పొందాలని చూస్తున్నారని జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్ ఆరోపించారు. సోమవారం ఆయన వెదురుకుప్పంలో విలేకరులతో మాట్లాడారు. మండలంలో దళిత గ్రామాలను ఎంపిక చేసుకుని అమాయకులైన పేదలకు రూ.200 ఇచ్చి తమ వెంటే జనం ఉన్నట్లు టీడీపీ అభ్యర్థి థామస్ షోలు చేసుకుంటున్నాడని విమర్శించారు. నిజంగా జనం వారి వెంట ఉంటే ఇలాంటి దిగజారుడు పనులకు ఎందుకు పూనుకుంటారని ప్రశ్నించారు. అనంతరం బొమ్మయ్యపల్లె సర్పంచ్ గోవిందయ్య, బొమ్మయ్యపల్లె ఎంపీటీసీ భాస్కర్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జీడీనెల్లూరులో వైఎస్సార్‌సీపీ గెలుపు జెండా ఎగురవేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పద్మనాభ రెడ్డి, ఉపాధ్యక్షుడు రామయ్య, గృహసారథుల కన్వీనర్ సుబ్రమణ్యం, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక వైద్య శిబిరానికి స్పందన

శ్రీరంగరాజపురం : మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మేరీ ఆధ్వర్యంలో వేలూరు సీఎంసీ వైద్యుల బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక వైద్యశిబిరానికి స్పందన లభించింది. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ వైద్య శిబిరంలో రోగులకు పరీక్షలు చేసి, సమస్య ఉన్న రోగులను గుర్తించి వేలూరు సీఎంసీ ఆస్పత్రిలో ఉచితంగా వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులను అందించారు.